# మావిగన్ పేలని తుపాకీతో వేలాడుతున్న జగన్





- రాజధాని నిర్మాణానికి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం
- బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రిల్, 12:**రాష్ట్ర రాజధాని మావిగన్ ప్రదేశాలలో ఏర్పాటు చెయ్యాలంటూ పేలని తుపాకీ వేలాడుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని బిజెపి ఎమ్మెల్సీ సోమ వీర్రాజు ఎద్దేవా చేశారు. ఆదివారం గండేపల్లి మండలం జెడ్, రాగం పేట పంచాయతీ పరిధి ఆధార్ నెంబర్ జాతీయ రహదారి అనుకునే ఉన్న పరిణయ ఫంక్షన్ హాల్ వద్ద పత్రికా సమావేశం బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సోము వీర్రాజు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రం రాజధానిగా అమరావతిని ప్రకటించడం ఉభయ సభలతో పాటు గవర్నర్ ఉరుము కూడా ఆమోదించడం అభినందనీయం. అమరావతి అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎన్నో కంపెనీలు, ప్రధాన బ్యాంకింగ్ సంస్థలు వస్తాయని తెలియజేశారు. రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయడం ఎంత మాత్రం ఇష్టం లేని జగన్మోహన్ రెడ్డి మావిగని పేరుతో మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ముఖ్యంగా మెరక జగ్గంపేట పరిసరాల ప్రాంతాలతో పాటు తుని వరకు సస్యశ్యామలం చేసేందుకు సాగునీరు అందించే దిశగా పోలవరం కాలువ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ఉత్తరాంధ్ర ప్రదేశాలను అభివృద్ధి చేసే దిశగా ముందుకు అడుగుల వేస్తున్నామన్నారు. విశాఖపట్నం వరకే కాకుండా శ్రీకాకుళం వరకు కూడా పోలవరం కాలనీ తీసుకెళ్లే దిశగా పనిచేస్తున్నామని తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలోకి రాకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వానికి అప్రతిష్టపాలు చెయ్యాలి అనే లక్ష్యంతో 500 రోజులు, 600 రోజులు నిరాహార దీక్ష చేస్తామని బెదిరించడం విడ్డూరంగా ఉందన్నారు. స్టీల్ ప్లాంట్ యూనియన్ పేరుతో కొన్ని పార్టీలు కోట్ల రూపాయల ఆర్జించి రియల్ ఎస్టేట్ వంటివి నడిపిన సంఘటనలు ఉన్నాయి అన్నారు. 2027 వ సంవత్సరంలోగా పోలవరం అందుబాటులో వచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరింత అభివృద్ధికి కోటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే 2029 వ సంవత్సరంలో కూడా గెలుపు మాదేనని తేల్చి చెప్పారు. జగన్మోహన్ రెడ్డికి ఈ 11 సీట్లు కూడా వస్తాయో రావో అని డౌట్ గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాల కొండయ్య, దాట్ల కృష్ణ వర్మ తదితరులతోపాటు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'


'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


# జగన్మోహిని కేశవ స్వామి ఆలయం లో శ్రవణ నక్షత్ర మాస కళ్యాణం





**స్వామివారి మాస కళ్యాణంలో అత్యధిక సంఖ్యలో భక్తులు**

**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 12:**కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం గోపాల స్వామి వారి దేవస్థానంలోఆదివారం శ్రవణ నక్షత్ర మాస కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది . ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు ఖండవల్లి సీతారామాచార్యులు వేద పండితులు వెంకట అవధాని పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బి వెంకటరమణమూర్తి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. స్వామివారి మాస కల్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి కృపాకటాక్షాలను పొందారు.

ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ , తదుపరి మాస కళ్యాణం మే 9, 2026న జరగనుంది. వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీ ప్రయాణం, ఆరోగ్యం, వ్యాపారం వంటి కోరికల సాధన కోసం భక్తులు ఈ మాస కళ్యాణంలో పాల్గొనాలని సూచించారు.

భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.750/- చెల్లించి పూజలో భాగస్వాములు కావచ్చని తెలిపారు. పూజ అనంతరం ప్రసాదం పోస్టు ద్వారా పంపబడుతుందని ఆలయ కార్యనిర్వాహకులు వెల్లడించారు. మరిన్ని వివరాలకు 091 99113 34733 నంబరును సంప్రదించాలని సూచించారు.

# పెదపూడిలో అక్రమ బాణాసంచా నిల్వలపై దాడి





**రూ.5 లక్షల సామగ్రి సీజ్**

**కాకినాడ/పెదపూడి, పెన్ పవర్,ఏప్రిల్ 12:**పెదపూడి మండలం కైకవోలు గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన భారీ స్థాయి బాణాసంచాను అధికారుల బృందం స్వాధీనం చేసుకుంది. కాకినాడ ఆర్డీఓ మల్లిబాబు నేతృత్వంలో ఆదివారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని రామాలయం వీధిలో డోర్ నెం.1-8లో ఉన్న ఇనపకోళ్ల వీర వెంకట సత్యనారాయణకు చెందిన ఇంటిని గోపిశెట్టి మణికంఠ స్వామి (23) అద్దెకు తీసుకుని మందుగుండు సామగ్రి నిల్వ చేస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు దాడి నిర్వహించారు. తహసిల్దార్, పోలీస్ అధికారులు కలిసి మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటిని తనిఖీ చేశారు. తనిఖీల్లో సుమారు 47 బాక్సుల్లో రూ.5 లక్షల విలువైన 23 రకాల బాణాసంచా సామగ్రి బయటపడింది. ఇందులో 5000 వాలా సిరీస్‌లు, 62 షాట్స్ పేలుడు జువ్వలు వంటి ప్రమాదకర వస్తువులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అనుమతులు లేకుండా నిల్వ చేసిన బాణాసంచాను ఆర్డీఓ మల్లిబాబు సీజ్ చేయించి, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేయించారు. ఈ ఘటనపై మరింత విచారణ కొనసాగుతోంది. అనుమతులు లేకుండా పేలుడు పదార్థాల నిల్వలు ప్రమాదకరం అని అధికారులు హెచ్చరిస్తూ, ఇలాంటి అక్రమ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# మలబార్ గోల్డ్ స్కాలర్షిప్ లో ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 12;**మలబార్ గోల్డ్ వారు అందించే సిఎస్ఆర్ మెరిట్ స్కాలర్షిప్ లో ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. కళాశాల నుంచి 16 మంది విద్యార్థులు స్కాలర్షిప్ లను సాధించారు. రాజమహేంద్రవరంలో త్యాగరాజ నారాయణ దశ సేవా సమితి వేదికగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు మలబార్ గోల్డ్ వారు స్కాలర్షిప్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ విచ్చేశారు. ఆయన చేతుల మీదుగా పలువురు విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 16 మంది విద్యార్థులు మలబార్ గోల్డ్ స్కాలర్షిప్లు సాధించడం అత్యుత్తమమైన ప్రదర్శనగా ప్రిన్సిపల్ డా.నల్లమిల్లి సురేష్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ గెల్చుకున్న విద్యార్థులందరినీ ఆయన అభినందించారు. ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుశిక్షితులైన అధ్యాపకులతో, నాణ్యమైన విద్యా బోధనతో, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని విద్యార్థులను, తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు జక్కంపూడి గోవిందు, అరుణ కుమారి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపు



**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 12:**ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందిస్తున్న వేదికలను సమర్థంగా వినియోగించుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. ఈ నెల 13వ తేదీన యథావిధిగా పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో జరుగుతుందని వెల్లడించారు. అదే విధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం వివేకానంద హాల్‌లో నిర్వహించ బడుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు అందరూ ఈ కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు తమ ఫిర్యాదులు, వినతిపత్రాలు నేరుగా అధికారులకు అందజేసి పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఇప్పటికే దాఖలు చేసిన అర్జీలు పరిష్కారం కాకపోయినా, లేదా వాటి స్థితిగతులు తెలుసుకోవాలనుకున్నా 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారం పొందవచ్చని సూచించారు. అలాగే 'మీకోసం' వెబ్‌సైట్ (వీవవనిశీఝఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ) ద్వారా కూడా ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కూడా ఈ ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. కాబట్టి ప్రజలు తమకు సమీపంలోని కార్యాలయాల్లోనే అర్జీలు సమర్పించి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# సమాజంలో మహిళల పాత్ర మహోన్నతమైనది: మాజీ చైర్ పర్సన్ సత్యవతి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 12:** సమాజంలో మహిళల పాత్ర మహోన్నతమైనది ఏలేశ్వరం నగర పంచాయతీ మాజీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. ఏప్రిల్ 15 న జరిగే ప్రత్తిపాడు కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ లేకుండా కోశాధికారి పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైన ఏలేశ్వరం న్యాయవాది, ఏలేశ్వరం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అయిన అవసరాల దేవిని లింగంపర్తి లో ఆమె స్వగృహంలో సత్యవతి ఆదివారం ప్రత్యేకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అన్నారు . మారుతున్న సమాజంతో పాటు మహిళలు చైతన్యవంతం కావాలని ముఖ్యంగా రాజకీయంలో కీలక పాత్ర పోషిస్తూ రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలన్నారు. విద్య, వైద్యం ఉద్యోగాలతో పాటు చట్టసభల్లోనూ భాగస్వాములు కావాలని అన్నారు. న్యాయవాది దేవి మరిన్ని పదవులు చేపట్టాలని, సమాజంలో ఇప్పటికీ వివక్షతకు గురి అవుతున్న మహిళల సమస్యలపై పోరాడాలని కోరారు. ఈ సందర్భంగా అవసరాల దేవి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను పోటీ లేకుండా గెలిపించిన సీనియర్ జూనియర్ న్యాయవాదులకు ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బార్ అసోసియేషన్ విధులు, న్యాయవాదుల హక్కులు, సమస్యల పరిష్కారానికి ముందుంటానని అన్నారు.

